


RNI No. APTEL/2010/ 36692 AKSHARA PRAKASAM akshara prakasam@gmaiil.com

# అక్షర ప్రకాశం

Published From Prakasam People News Paper




సంపుటి : 14 సంచిక : 48 అక్టోబర్ 9 బుధవారం 2024 ఎడిటర్ : బైరపునేని శ్రీనివాసరావు ప్రకాశం పేజీలు : 4 వెల - 2






## నువ్వా పేదల కోసం మాట్లాడేది

♦ జగన్‌పై బుద్దా ఫైర్


విజయవాడ, (అక్టోబర్ 8) : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న ఫైర్ అయ్యారు.

2లో

### బెజవాడ న్యాయవాదుల బృందం

# రోడ్డు ప్రమాదంపై

## సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి



అమరావతి, (అక్టోబర్ 8) : రాజస్థాన్‌లో విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారన్న ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి జ్యోత్స్న మృతిచెందడంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థినులను చైతన్యం పరిచేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించిన జ్యోత్స్న మృతి బాధాకరమన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించిన సీఎం... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బస్సు ప్రమాదానికి గల

2లో

### ఫలితాల ప్రకటనలో

# ఇసి తీరు అనుమానం



న్యూఢిల్లీ, (అక్టోబర్ 8) : హర్యానా అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ఓవైపు జరుగుతుండగా ట్రెండ్స్‌ను ఈసీఐ వెబ్‌సైట్ తప్పుదారి పట్టిస్తోందంటూ కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ సంచలన ఆరోపణలు చేశారు. అప్‌డేటెట్ ట్రెండ్స్‌ను చాలా నెమ్మదిగా అప్‌లోడ్ చేస్తోందని విమర్శించారు. పాతబడిన, తప్పుదారి పట్టించే సమాచారాన్ని షేర్ చేయాలని అధికార యంత్రాం గంపై బీజేపీ ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తోందా? అని ప్రశ్నించారు. ఈసీకి మెమొరాండం సమర్పిస్తాం. ఫిర్యాదు చేస్తాం. మా ప్రశ్నలకు ఈసీ సమాధానం ఇస్తుందనే అనుకుంటున్నాం. 10-11 రౌండ్ల ఫలితాలు ఇప్పటికే బయటకు వచ్చాయి. కానీ 4-5 రౌండ్లనే ఈసీ వెబ్‌సైట్ అప్‌లోడ్ చేసింది. ఇది అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చే ఎత్తుగడే అని జైరామ్ రమేష్ అన్నారు. అయితే అధైర్యపడాల్సిన పనిలేదని, ఆట పూర్తయినట్టు కాదని అన్నా రు. ప్రజాతీర్పు కాంగ్రెస్‌కు అనుకూలం

2లో

### అసెంబ్లీ ఫలితాల్లో


# ఆప్‌కు ఆశాభంగం

⏩ రెండు రాష్ట్రాల్లోనూ భంగపాటు



న్యూఢిల్లీ, (అక్టోబర్ 8) : హరియాణా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి. హరియాణాలో బీజేపీ దూసుకెళ్తుండగా.. జమ్మూ కశ్మీర్‌లో ఇండియా కూటమి హవా కొనసాగిస్తోంది. అయితే రెండు రాష్ట్రాల్లో ఒంటరిగా బరిలో దిగిన ఆమ్ ఆద్మీ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల

2లో




### క్రోసూరులో యువకుడు

## హల్‌చల్

పల్నాడు (అక్టోబర్ 8) : క్రోసూరులో ఓ యువకుడు హల్‌చల్ చేశాడు. బురఖా ధరించి ప్రభుత్వ ఆస్పత్రిలోకి ప్రవేశించడం స్థానికంగా కలకలం రేపింది. బురఖా ధరించిన ఓ అగంతకుడు క్రోసూరు పీహెచ్ సీ వద్దకు వచ్చాడు. అక్కడ్నుంచి మెల్లిగా లోపలికి ప్రవేశించి మీటింగ్ హాల్‌లోకి వెళ్లే ప్రయత్నం చేశాడు. అయితే అక్కడే ఉన్న స్థానికులు,

2లో



### టీటీడీ కళ్యాణ మండపాలపై చంద్రబాబుకు

# ఎంపీ కలిశెట్టి వినతులు


న్యూఢిల్లీ, (అక్టోబర్ 8) : "టీటీడీ కళ్యాణ మండపాలను ధార్మిక కేంద్రాలుగా మార్చండి. దేశవ్యాప్తంగా టీటీడీ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాలకు పాలకమండళ్ళు ఏర్పాటు చేయండి. అమరావతి రాజధానిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో పాటుగా ఎంపీలకు కూడా

2లో

### నాంపల్లి కోర్టులో నాగార్జున

# వాంఙ్మూలం

మంత్రి సురేఖపై చర్య తీసుకోవాలని వినతి



హైదరాబాద్, (అక్టోబర్ 8) : తన కుటుంబంతో పాటు, కుమారుడు నాగచైతన్య -సమంత విడాకుల వ్యవహారంపై


2లో




# రోడ్డుప్రమాదంలో భర్త మృతి

## తట్టుకోలేక భార్య..

విజయవాడ (అక్టోబర్ 8) : భార్యభర్తలు ఇద్దరూ కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ జీవితాంతం ఒకరినొకరు వదిలిపెట్టమని పెళ్లిలో ప్రమాణం చేస్తారు. జీవిత ప్రయాణంలో ఎన్ని కష్టాలు వచ్చినా చివరి వరకూ కలిసి ఎంతో అన్యోన్యంగా ఉండేందుకు పెళ్లితో శ్రీకారం చుడతారు. అయితే ప్రమాదవశాత్తూ ఇద్దరిలో ఒకరు చనిపోయే ఆ బాధను వర్ణించేందుకు మాటలు రావు. కేవలం వారి భాగస్వామికి మాత్రమే దాని విలువ తెలుస్తుంది. వారిని ఓదార్చడం ఎవరి వల్లా కాదు. అలాంటి సమయంలో కొంతమంది భాగస్వామి జ్ఞాపకాలతో బతికేస్తుంటారు. అరుదుగా మరికొంతమంది తమ భాగస్వామి లేరన్న విషయాన్ని జీర్ణించుకులేక వారితోపాటే వీరూ తనువు చాలించేలా కఠిన నిర్ణయాలు తీసుకుంటారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి విజయవాడ నగరంలో చోటుచేసుకుంది. భర్త మృతిచెందారన్న వార్త తట్టుకోలేని



భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన హృదయాల్ని కలచివేస్తోంది. నాగరాజు, ఉష దంపతులకు 18నెలల క్రితం పెళ్లి అయ్యింది. వారిద్దరూ నగరంలోని భాను నగర్ బీఆర్టీఎస్ కాలనీలో నివాసం ఉంటున్నారు. అయితే ఉద్యోగ రీత్యా నాగరాజు ద్విచక్రవాహనంపై ఇంటి నుంచి ఇవాళ (మంగళవారం) ఉదయం బయలుదేరాడు. ఇంటి నుంచి కొంత దూరం వెళ్లే సరికే వేగంగా వచ్చిన మరో ద్విచక్రవాహనం నాగరాజు వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో నాగరాజు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో బైక్‌పై ఉన్న వ్యక్తికి సైతం తీవ్రగాయాలు అయ్యాయి.

2లో

అక్షర ప్రకాశం

## సంపాదకీయం

# వికసిత భారతానికి ఉన్నత విద్యా బాట

సమాజంలో మార్పులు ఐదు దశాబ్దాల క్రితం కంటే మరింత శీఘ్రగతిన చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుత వినూత్న నాల్గవ పారిశ్రామిక విప్లవం మరింత క్రియాశీలమైనది, విజ్ఞాన కేంద్రితమైనదిబీ అనేక విద్యా విభాగాల పరిశోధనా ఫలితాలు నైపుణ్యాలపై పెద్ద ఎత్తున ఆధారపడిన నిర్విరామమైన విప్లవమది. అది అధునాతన సాంకేతిక పురోగతిని సాధిస్తోంది. ఆ అభివృద్ధి నుంచి లబ్ధి పొందలేని పక్షంలో ప్రపంచంలో మనం బాగా వెనుకబడిపోతాం. అలా జరగకుండా ఉండాలంటే విద్యా వ్యవస్థలో మౌలిక మార్పులు రావాల్సి ఉన్నది. దురదృష్టవశాత్తు సమాజాభ్యుదయానికి అవసరమైన వాటికి అనుగుణంగా మన విద్యా విధానంలో తగినంత మార్పులేదు.

మార్పు ప్రాముఖ్యత ఉపాధ్యాయులకు తెలుసు. అయితే విద్యా విధానాలలో మౌలిక మార్పులు వచ్చేందుకు వారు మార్గదర్శకత్వం వహించడం లేదు. పైగా మార్పును ప్రతిఘటించడం ఒక హక్కుగా ఉన్నది! మార్పుల పట్ల వ్యతిరేకత వర్తమాన తరం ఉపా ధ్యాయులకు లబ్ధిని చేకూర్చవచ్చు గానీ అభ్యాసకులకు మేలు చేయదుగాక చేయదు. అంతర్జాతీయ స్థాయిలో మనం దీటుగా పోటీపడాలంటే విద్యా పాలన వ్యవహారాల నిర్వహణలో పెను మార్పులు రావాల్సి ఉన్నది. అందుకు అనుగుణమైన పరివర్తనను సాధించగలమా? ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో రిజిస్ట్రార్, రెక్టార్, ప్రో వైస్ ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్ మొదలైన ఉన్నతస్థాయి ఉద్యోగాలకు అధ్యాపకులు, ఆచార్యులు ఆరాటపడుతున్నారు. వారు తమ పదవీ కాలంలో మౌలిక మార్పులు సాధించేందుకు వ్యవస్థ వారిని అనుతించడం లేదు. ప్రగతిశీల విద్యా పరిపాలకులకు సహకరించవలసిన వారు సహకరించడం లేదు. ఈ కారణంగా తమ ఉద్యోగ కాలంలో నిశ్చింతగా ఉండిపోతున్నారు. ఎటువంటి సమస్యలు కొనితెచ్చుకునేందుకు విద్యాపాలన బాధ్యతల్లో ఉన్న ఉపాధ్యాయులు ఎంత మాత్రం సుముఖత చూపడం లేదు. ప్రతిష్ఠాత్మక ఐఐఎస్‌సి, ఐఐటీలు, ఐఐఎమ్‌లు, ఎన్‌ఐటిలు మొదలైనవి బోధన – అభ్యాసం ప్రక్రియలు, పద్ధతులలో క్రమబద్ధమైన మార్పులను అనుమతి స్తున్నాయి. తత్ఫలితంగానే అవి జాతీయ ప్రాధాన్యమున్న ఉన్నత విద్యా సంస్థలుగా వర్ధిల్లుతున్నాయి. ఉపాధ్యాయ–విద్యాపాలకులు తమ తమ బాధ్యతలకు న్యాయం చేయదలుచుకుంటే ఆ ఆదర్శప్రాయ పద్ధతుల గురించి ఆలోచించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. స్వాతంత్ర్య శతాబ్ది (2047) నాటికి అభివృద్ధి చెందిన దేశాలలో అగ్రగామిగా ఉండాలని భారత్ ఆకాంక్షిస్తోంది. అత్యాధునిక సాంకేతికతల స్రష్టలైన ఆపిల్, గూగుల్, మైక్రోసాఫ్ట్ మొదలైన కంపెనీల వార్షిక ఆదాయం మన స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)తో ఇంచుమించు సరిసమానంగా ఉంది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే 48 కోట్ల దేశ యువ జనాభా ప్రతిభాపాటవాలను సద్వినియోగం చేసుకోవాలి. ఇందుకు మన విద్యా వ్యవస్థలో ప్రయోజనకరమైన మార్పులను తక్షణమే ప్రవేశ పెట్టాలి. లేనిపక్షంలో మన అమూల్యమైన యువశక్తి వ్యర్థమైపోతుంది. దేశ ఆర్థిక వ్యవస్థను వినూత్నరీతిలో ముందుకు తీసుకువెళ్లే అవకాశాలను యువజనులకు సమృద్ధిగా కల్పించాలి.

లేనిపక్షంలో ప్రస్తుత జనాభా లబ్ధికి సమీప భవిష్యత్తులోనే మనం వృద్ధ జనాభాకు మెరుగైన జీవనప్రమాణాలు కల్పించడం మొదలైన వాటి విషయంలో భారీ మూల్యం చెల్లించుకోవల్సి వస్తుంది. ఉత్కృష్ట ప్రమాణాలతో కూడిన విద్య కనీసం మూడు అంశాలకు ప్రాధాన్యమివ్వాలి. యువ భారతీయులు సొంతంగా, సాహసోపేతంగా ఆలోచించగలిగేలా చేయాలిబీ సమస్యల పట్ల సమగ్ర విశ్లేషణాత్మక దృక్పథాన్ని అనుసరించేలా శిక్షణ ఇవ్వాలిబీ స్థానిక, ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు సమకూర్చే మేధో సామర్థ్యాలను వారిలో అభివృద్ధిపరచాలి. మరీ ముఖ్యంగా బాధ్యతాయుత, సుస్థిరమైన రీతిలో వ్యవహరించేలా వారిని తీర్చిదిద్దాలి. అధునాతన సాంకేతికతలను సమర్థంగా ఉపయోగించుకునేందుకు కొత్త నైపుణ్యాలు అలవర్చుకోవడం ఉపయుక్తంగా ఉంటుంది. కార్మిక శ్రేణులే కాకుండా శిక్షణలో ఉన్న యువజనులు సైతం ఈ వాస్తవాన్ని విస్మరించకూడదు. కొత్త కౌశలాలను సముపార్జించుకోని పక్షంలో వ్యవస్థలో అనావశ్యకమైపోతారు. కనుక అభ్యాసప్రక్రియ నిరంతరం కొత్త రీతుల్లో సాగేలా ఉండాలి. నేర్చుకున్నది మరచిపోకుండా ఉండాలి. విద్యాభ్యాసానికి ఇప్పుడు వయస్సు ఒక అర్హత కానేకాదు. అనేకమైన ప్రభుత్వ, ప్రైవేట్, ఆన్‌లైన్ అభ్యాస వేదికలు అన్ని వయసుల వారికి విజ్ఞానాన్ని సమకూరుస్తున్నాయి, నవీన నైపుణ్యాలను నేర్పుతున్నాయి. విద్యార్థి కేంద్రిత అభ్యసన పద్ధతులు చాలా అవసరం. మెరుగైన అభ్యసన వాతావరణానికి ఉపాధ్యాయ కేంద్రిత అభ్యసన ప్రక్రియలను నవీకరించాలి. కొత్త సాంకేతికతలకు అనుగుణం గా వాటిలో మార్పులు రావాలి. (ఐఐటిలు, ఐఐఎమ్‌లు, ఎన్‌ఐటిలు, బిట్స్ పిలాని, కొన్ని కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో అనుసరిస్తున్న పద్ధతు లను ఆచరించాలి.) నిజానికి ఇటువంటి వినూత్న మార్పునే జాతీయ విద్యా విధానం–2020 ఆకాంక్షించింది, నిర్దేశించింది. బట్టీ చదువుల స్థానంలో అనుభవాత్మక అభ్యాసం చోటుచేసుకోవాలి. అభ్యాసకులకు వివిధ ప్రత్యామ్నాయాలను కల్పించాలి. ఉన్నత విద్యారంగంలో పరిశోధన, అభివృద్ధి ఆధారిత కార్యకలాపాలకు అగ్ర ప్రాధాన్య మివ్వాలి.

# నాంపల్లి కోర్టులో నాగార్జున వాంఙ్మూలం

మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారని సినీ నటుడు నాగార్జున నాంపల్లి కోర్టుకు తెలిపారు. రాజకీయ విమర్శల్లో భాగంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేశారు. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. పిటిషన్ విచారణకు స్వీకరించిన న్యాయస్థానం తమ ఎదుట హాజరై వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా నాగార్జునకు తెలిపింది. దీంతో ఆయన తన సతీమణి అమల, కుమారుడు నాగచైతన్యతో కలిసి నాంపల్లి కోర్టు ఎదుట హాజరయ్యారు. ఎందుకు పిటిషన్ దాఖలు చేశారని నాగార్జునను న్యాయస్థానం ప్రశ్నించింది. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల వల్ల తమ కుటుంబ పరువు మర్యాదలకు భంగం వాటిల్లిందని ఆయన కోర్టుకు వాంగ్మూలం ఇచ్చారు. రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని, అన్ని టెలివిజన్ ఛానళ్లు, పత్రికల్లో ఆ వ్యాఖ్యలు వచ్చాయని తెలిపారు. అసత్య ఆరోపణలు చేసిన ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టుకు విన్నవించారు. నాగార్జున ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కోర్టు రికార్డు చేసింది. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. 2017లో నా కుమారుడు నాగచైతన్య, సమంత... వివాహ బంధం ద్వారా ఒక్కటయ్యారు. వ్యక్తిగత కారణాలతో 2021లో విడిపోయి ఇద్దరూ గౌరవప్రదంగా జీవిస్తున్నారు. దశాబ్దాలుగా పేరు ప్రఖ్యాతులను కాపాడుకుంటూ వస్తున్న మా కుటుంబంపై మంత్రి సురేఖ రాజకీయ దురుద్దేశంతో నిరాధార వ్యాఖ్యలు చేశారు. వాటివల్ల మా కుటుంబంపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి. నిజానిజాలు తెలుసుకోకుండా పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన ఆమెపై చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

# నువ్వా పేదల కోసం మాట్లాడేది

మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వరదల సమయంలో చంద్రబాబు ప్రజలను ఆదుకున్న తీరు దేశానికే ఆదర్శమని కొనియాడారు. ఇంటింటికీ ఆహారం, మంచినీరు, అందించారన్నారు. ప్రజలు అందరూ చంద్రబాబు వల్లే నేడు ఈ వరదల నుంచి బయట పడ్డామని గొప్పగా చెప్పారని.. ఇటువంటి వాటిని చూసి వైసీపీ నేతలు భరించలేకపోతున్నారని అన్నారు. వరదలను అడ్డం పెట్టుకుని దోపిడీ చేశారని అనడానికి సిగ్గు ఉండాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాలు ప్రచారం చేసే అడ్రెస్ లేకుండా పోయారన్నారు. మళ్లీ చేస్తే... వైసీపీ భూస్థాపితం కావడం ఖాయం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దమ్ముంటే వరదల్లో అవినీతి జరిగిందని బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. అవినీతికి ఆస్కారం లేకుండా కూటమి ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టిందన్నారు. "వరదల్లో ప్రజలు అల్లాడితే ఏసీ గదిలో కూర్చున్న వ్యక్తి జగన్.. ఏనాడైనా బురదలో అడుగు పెట్టి ప్రజలను కలిశావా. నువ్వా పేద ప్రజల కోసం మాట్లాడేది. వరద బాధితులకు నువ్వెంత సహాయం చేశావు. కోటి రూపాయలు ప్రకటించిన జగన్ ఎవరికి ఖర్చు పెట్టారు. సిగ్గు, శరం లేకుండా అసత్యాలు, అబద్దాలు ప్రచారం చేస్తావా" తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విపత్తు ఎప్పుడు వచ్చినా నేనున్నా అని ప్రజలతో ఉండే సీఎం చంద్రబాబు అని అన్నారు. ప్రజా ధనాన్ని దోచుకున్న జగన్ కూడా నీతులు వల్లిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. అబద్దాలు చెప్పడానికి కూడా అర్థం లేదా వైసీపీకి అంటూ మండిపడ్డారు. రాష్ట్రాన్ని నాశనం చేయాలనే కుట్రలను తిప్పి కొడతామన్నారు. జగన్‌కు సిగ్గుంటే ఇప్పుడు అయినా మనసు మార్చుకోవాలన్నారు. 151 స్థానాల నుంచి 11 స్థానాలకు ప్రజలు జగన్‌ను పరిమితం చేశారని.. ఇలాంటి కుట్రలు చేస్తే ఒక్క స్థానం కూడా ఉండదని హెచ్చరించారు. పిచ్చి పిచ్చి వాగుడు వాగితే ప్రజలే తరిమి కొడతారన్నారు. "జగన్ ప్రజలకు సేవ చేయడం అలవాటు చేసుకో.. కుట్ర, కుళ్లు రాజకీయాలు మానుకో జగన్" అంటూ టీడీపీ నేత బుద్దా వెంకన్న హితవుపలికారు.

# బెజవాడ న్యాయవాదుల బృందం రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

కారణాలపై అధికారులను సీఎం అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని, అవసరమైన సాయం అందించాలని తన కార్యాలయ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. కాగా.. బెజవాడ బార్ అసోసియేషన్ నిర్వహించిన టూర్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. రాజస్థాన్ లోని అజ్మీర్‌కు వెళ్ళే మార్గంలో వీరు ప్రయాణించిన బస్సుకు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ప్రముఖ న్యాయవాది, అఖిల భారత లాయర్ల సంఘం ప్రధాన కార్యదర్శి సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి జ్యోత్స్న అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే సుంకర రాజేంద్ర ప్రసాద్‌తో పాటు మరో 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం మరో ఆసుపత్రికి స్థానిక అధికారులు తరలించారు. ఈ ప్రమాదంలో సుంకర రాజేంద్ర ప్రసాద్‌కు కంటి మీద గాయాలు అయ్యాయి. మరోవైపు రాజస్థాన్‌లో జరిగిన బస్ ప్రమాదం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, కేంద్ర మంత్రుల దృష్టికి టీడీపీ నేత, సీనియర్ న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ తీసుకువెళ్ళారు. వెంటనే ఢిల్లీలోని ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌ను సీఎం కార్యాలయం అప్రమత్తం చేసింది. అజ్మీర్ కలెక్టర్, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్, రాజస్థాన్ చీఫ్ సెక్రటరీలతో ఏపీ ఉన్నతాధికారులు మాట్లాడారు. తీవ్రంగా గాయపడిన వారిని అజ్మీర్ ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు. సీనియర్ న్యాయవాది ఎస్ఆర్‌పీకి బలమైన గాయాలు అయ్యాయని.. ప్రమాదం లేదని వైద్యులు చెబుతున్నారు.

# టీటీడీ కళ్యాణ మండపాలపై చంద్రబాబుకు ఎంపీ కలిశెట్టి వినతులు

వసతి సౌకర్యాలు కల్పించండి. జర్నలిస్టులకు రైల్వే పాసులను పునరుద్ధరించి టోల్ గేట్‌ల వద్ద ఫ్రీ పాస్ లను అందించండి" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వినతి చేశారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎంపీ ఈ మేరకు వినతి పత్రాలను సమర్పించారు. ఇతరుల చేతుల్లో ఉన్న కళ్యాణ మండపాలను వెంటనే టీటీడీ స్వాధీనం చేసుకుని వాటిలో ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఢిల్లీ , చెన్నై, హైదారాబాద్, బెంగళూరు, విశాఖపట్నం లాంటి నగరాలలో, దేశవ్యాప్తంగా టీటీడీ ఆధీనంలో వున్న దేవాలయాలకు పాలకమండళ్ళు ఏర్పాటు చేయాలని వినతి చేశారు. భవిష్యత్తులో అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో పాటు ఎంపీలకు కూడా వసతి సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు రైల్వే పాసుల పునరుద్ధరణ, టోల్ గేట్‌ల వద్ద జర్నలిస్టులకు ఫ్రీపాస్ కల్పించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కోరారు.

# రోడ్డుప్రమాదంలో భర్త మృతి.. తట్టుకోలేక భార్య..

ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం ప్రమాదం గురించిన సమాచారాన్ని ఉషకు తెలియజేశారు. కన్నీటి పర్యంతం అవుతూనే ఉష హుటాహుటిన ఆస్పత్రి వద్దకు చేరుకుంది. ఒక్కసారిగా భర్త మృతదేహాన్ని చూసి గుండెలు పలిలేలా ఏడ్చింది. నాగరాజు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు ఆస్పత్రి లోపలికి తీసుకెళ్లారు. దీంతో ఉష అక్కడ్నుంచి ఇంటికి వచ్చింది. నాగరాజు లేని జీవితం తనకు వద్దనుకుని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబసభ్యులు యువతిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమె మృతిచెందినట్లు ధ్రువీకరించారు. దీంతో ఇద్దరివైపు బంధువులు, కుటుంబీకులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఒకే రోజు భార్యభర్తలు ఇద్దరూ మృతిచెందడంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. బంధువుల రోదనలతో ఆస్పత్రి ప్రాంతమంతా శోకసంద్రంలో మునిగింది.

# క్రోసూరులో యువకుడు హల్‌చల్

ఆస్పత్రి సిబ్బందికి అతని ప్రవర్తన వింతగా అనిపించింది. దీంతో అగంతకుడిని ఫాలో అయ్యారు. అతని నడక, వేషధారణ తేడాగా అనిపించడంతో పలకరించే ప్రయత్నం చేశారు. ఎవరు మీరు, మీటింగ్ హాల్‌లోకి ఎందుకు వెళ్తున్నారంటూ ప్రశ్నించారు. సమాధానం చెప్పకుండా అక్కడ్నుంచి వెళ్లిపోయే ప్రయత్నం చేశాడు. ఆస్పత్రి సిబ్బంది, రోగుల బంధువులు అతణ్ని నిలువరించారు. అతను మాట్లాడకపోవడంతో కొందరు మహిళల చేత ముఖానికి ఉన్న వస్త్రాన్ని తొలగించారు. దీంతో అతను మగాడిగా తెలిపోయింది. వెంటనే అతని పారిపోకుండా పలువురు యువకులు గట్టిగా పట్టుకున్నారు. అనంతరం అందరూ కలిసి అతణ్ని ఆస్పత్రిలోని ఓ గదిలో పెట్టి గడియ పెట్టారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు నిందితుణ్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అగంతకుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడు ఎవరు, ఎందుకు బురఖా ధరించి ఆస్పత్రిలోకి వెళ్లాడు, ఎవరిపైనైనా దాడి చేసేందుకు కుట్ర పన్నాడా లేక మరేదైనా విషయం ఉందా అంటూ పలు కోణాల్లో విచారణ చేస్తున్నారు.

# అసెంబ్లీ ఫలితాల్లో ఆప్‌కు ఆశాభంగం

ఫలితాలు షాక్ ఇచ్చాయి. ఇప్పటికే ఢిల్లీ, పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్ తమ పరిధిని విస్తరించుకోవాలని చూసిన ఆప్‌కు ఆశాభంగం తప్పలేదు. జమ్మూ, హరియాణా రెండు రాష్ట్రాల్లో ఒక్క స్థానంలోనూ ఆప్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఇప్పటికే ఢిల్లీలో బీజేపీ నుంచి సవాల్ ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీకి ఈ ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయని అనుకోవచ్చు. మరికొద్ది రోజుల్లో మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలతో పాటు ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో హరియాణా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో ఎదురైన ఫలితాలు ఆప్‌నకు నిరాశ కలిగించడం సాధారణమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. హరియాణాలో తొలుత కాంగ్రెస్‌తో పొత్తు ప్రయత్నాలు జరిగినా సీట్ల పంపకం తేడాతో కాంగ్రెస్‌తో ఆప్ విబేధించింది. రెండు రాష్ట్రాల్లో అన్ని స్థానాల్లో ఆప్ తమ అభ్యర్థులను బరిలోకి దించి ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. తద్వారా ఓట్ల చీలికతో పరోక్షంగా ఎన్డీఏ కూటమికే ఆప్ పోటీ మేలు చేసిందన్న విమర్శలు ఎదుర్కొంటోంది.

# ఫలితాల ప్రకటనలో ఇసి తీరు అనుమానం

గానే వస్తుందని, ప్రభుత్వాన్ని తాము ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. కాగా, జైరామ్ రమేష్ చేసిన ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. మీ ఆరోపణలు పూర్తిగా ఊహాజనితమని, బాధ్యతారహితంగా ఉన్నాయని పేర్కొంది. నిరాధార ఆరోపణలతో తప్పుదారి పట్టించవద్దని సమాధానమిచ్చింది.

# అల్లూరి జిల్లా ని నర్సీపట్నం కేంద్రంగా పెడితే ఉద్యమానికి సిద్ధం





పాడేరు, అక్షర ప్రకాశం (అక్టోబర్ 8): అభివృద్ధి నోచుకోని వెనకబడిన గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి అల్లూరి జిల్లాగా ప్రకటించి అదే జిల్లా పాడేరు కేంద్రంగా ఉండడం వల్ల గిరిజన ప్రాంత ప్రజలకు జిల్లా అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు చెప్పుకునే విధంగా ఉంటే అదే జిల్లా నర్సీపట్నం కేంద్రంగా తరలిస్తే మాత్రం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అలాగే జిల్లా ప్రజలు పలు సంఘాలు ఏకమై ఉద్యమం చేపడతామని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మీడియా ద్వారా తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి చెందని గిరిజన ప్రాంతం స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళైనా అభివృద్ధి నోచుకోని వెనకబడిన ప్రాంతాలు గిరిజన ప్రాంతం అలాంటి ప్రాంతాన్ని ఒక జిల్లాగా ఏర్పడి ఇప్పుడిప్పుడు అభివృద్ధి చెందుతుంది అలాంటి తరుణంలో ఇదే అల్లూరి జిల్లా నీ నర్సీపట్నం కేంద్రంగా కొనసాగిస్తే ఊరుకోం అని అన్నారు, గిరిజన ప్రాంతం ప్రజలు బాగుపాడడం కూటమి ప్రభుత్వం నికి ఇష్టం లేదు అందుకే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సీధరి రాంబాబు, AMC చైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు గబ్బడ చిట్టిబాబు, AMC మెంబర్ లకే రామ సత్యవతి, ఎంపీటీసీలు:– లకే రామక్రిష్ణ పాత్రుడు, కుంతురు నరసింహ మూర్తి, సల్ల చిట్టెమ్మ, సర్పంచులు:– వనుగు బసవన్న దొరా, కుర్రబోయిన సన్నీ బాబు, వంతల రాంబాబు, మాజీ సర్పంచులు శరభ సూర్యనారాయణ, మినుముల కన్న పాత్రుడు, పాంగి నాగరాజు, సీనియర్ నాయకులు, బోనంగి వెంకట రమణ, D.P రాంబాబు, v.నరేష్, భూర మహేష్, పాంగి రాజేష్ పాల్గొన్నారు.

అక్షర ప్రకాశం
బుధవారం 9 - 10 - 2024

# చిత్తూరు జిల్లాలో ఓ డ్రైవర్ రేషన్ దందా

## - యాదమరి కేంద్రంగా బియ్యపు గోడన్స్ నుండి అక్రమ రవాణా



స్టేట్ బ్యూరో, అక్షర ప్రకాశం (అక్టోబర్ 8) : ప్రతి నెల రెండు మూడు పర్యాయములు ఇదే పనిలో బియ్యం తరలించే డ్రైవర్ ను నన్నేమి చేయ లేరు అంటున్న డ్రైవర్ ఇతని ధీమా వెనక ఎంతటి వారైనా, సరే, గులాం గిరి కావాల్సిందే, ఇతను పలమనేరు పట్టణానికి చెందిన, జెండా మటన్ వీధిలో, నివసిస్తున్న, సర్దార్ అనే, వాహనదారుడు, తాను అక్రమ బియ్యం రవాణా వాహనాల ద్వారా కర్ణాటక కు తరలిస్తా ఈ విషయంలో ఎవరేమీ చేయలేరు. నేను రవాణా మాత్రమే కూలికి చేస్తున్నాను, బలంగానే తమ ధీమా వ్యక్తం చేస్తున్నాడు. నేను యాదమరి చెందిన వ్యక్తి జలీల్ నుండి బియ్యం కొనుగోలు చేసుకుని కర్ణాటక కు తరలిస్తా, డ్రైవర్ను నేను. నాపై పలమనేరులో ఈ విషయంలో పలు కేసులు ఉన్నాయి. నేను చేసేది ఏ ఊరు ఏమి చేయలేరు, మాపై వార్త రాసి బ్లాక్మెయిల్ చేస్తే, సహించేది లేదని, ఓ విలేకరిపై ఆగ్రహంవ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా యాదమరి మండలం కేంద్రంగా, జలీల్ అనే వ్యక్తి, ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని, గోడన్లోకి తరలించుకుని, నిర్వహించుకొని, ఇలాంటి వాహనాల ఉన్న డ్రైవర్లను, తమ ఆధీనంలో ఉంచుకొని, పేదలకు ప్రభుత్వం అందించి అందజేస్తున్న ఈ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసుకుని కర్ణాటకలోని బంగారపేటకు, రాత్రి పగలు సాయంత్రం తేడా లేకుండా వాహనాల్లో బహిరంగంగా రవాణా చేస్తుంటే సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు ఇతని ధీమా వెనక కొంతమంది సంబంధిత ప్రభుత్వ అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. కాబట్టి అక్రమ బియ్యం దందాలు అడ్డుకట్ట వేసి, ప్రభుత్వ బి అని పేదలకు అందాల చూడాలని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు.

# పలమనేరులో ప్రభుత్వ భూములు కబ్జాలు

## - పరంపరలో రెవెన్యూ దాగుడుమూతలు
## - దందాలో రెవిన్యూ మున్సిపల్ తాలూకా ఉద్యోగులే




స్టేట్ బ్యూరో, అక్షర ప్రకాశం (అక్టోబర్ 8) : చిత్తూరు జిల్లా పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో రెవెన్యూ శాఖల సర్వే నెంబర్ 1076 /4 లో 1.82 ఎకరాల భూమి, ప్రజా అవసరాల నిమిత్తం, గడ్డూరు కాలనీ సమీపాన ప్రభు త్వము చే కేటాయించబడింది. అందులో కొంతమంది అక్రమార్కులు చొరబడ్డారు. జెసిపిలతో చదివి చేశారు. విచ్చలవిడిగా ఆక్రమించుకున్నారు. సుమారు ఒక్కొక్కరు ఓకే ఇంట్లో ఉన్న రెవిన్యూ డిపార్ట్మెం ట్కి చెందిన వాడు, కేటాయించుకుని, పునాదులు వేసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ స్థలం పక్కనే రహదారి కోసం కూడా గడ్డూరు కాలనీ కలుపుతూ మున్సిపాలిటీ వగైరాలో 80 అడుగుల వెడల్పుతో రహదారికి కోసం ఏనాడో ప్రభుత్వం కేటాయించి ఉంది. రహదారిలో ఇలాంటి అక్రమ కట్టడాలు, నిర్మిం చడం, పలమనేరు రెవెన్యూకు సం బంధించిన వారు ఇక్కడ కబ్జాకు పాల్పడడం జరుగుతూ ఉంటే సం బంధిత మండల రెవెన్యూ వీఆర్వో, ఆర్ ఐ, డిటి, తాహసిల్దార్ ఆర్డిఓ అధికారులు కలిసి ప్రోత్సహించడం మే అవుతుందని స్థానికులు అంటున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా అవసరాల నిమిత్తం కెచ్లో ప్రభుత్వం కేటాయించినట్లు ఇదే సర్వే నెంబరు ఇదే స్థలాన్ని చూపిస్తుంది. అయితే రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని ప్రభుత్వ అవసరాలను మొత్తం కేటాయించబడ్డ భూములను కాపాడాలని, పలమనేరు మున్సిపాలిటీ కాకుండా రూరల్ మండలాల్లో కూడా ఇలాంటివి రెవిన్యూ కబ్జాలు పరంపర కొనసాగుతుంది, వేలు వందల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తులు మాయమవుతున్నాయి. వాటి అన్నిటిని పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం- మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి



స్టేట్ బ్యూరో, అక్షర ప్రకాశం (అక్టోబర్ 8) : పవిత్రమైన తిరుమల లడ్డు ప్రసాదం ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేస్తున్న మీరు సనాతన ధర్మం గురించి ఎలా మాట్లాడుతారు పవన్ కళ్యాణ్. భగవంతుని విషయంలో జరుగుతున్న తప్పులను మీరు ప్రశ్నించలేనప్పుడు, మిమ్మల్ని మీరు సనాతని అని ఎలా చెప్పుకుంటారు" వైఎస్ జగన్ ప్రసంగించారు. ఇంతకంటే దారుణం ఏమైనా ఉందా. రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను అనుమానంలో సందేహంలో పడేసి, నిరాదరణతో లడ్డుల్లో రాజకీయంచేయడం, సరైనలక్షణమా! నని ఆయన ప్రశ్నించారు సుప్రీంకోర్టులోలడ్డూ ఆరోపణన మాత్రమే నని, తిరుమలలో ఈ విషయమై ఎంతమంది ఉద్యోగులు ఉన్నారో, వారి వారి తనిఖీ నిర్ధారణ నుండి, లడ్డు తయారీకి సంబంధించి ఏది జరగదని, తెలుసుకొని ఇకనైనా, తప్పుడు ఆరోపణలను మానుకోవాలని ఆయన సూచించారు.

# పాడేరు మోద కొండమ్మ ఆలయంలో సుధారాణి ఆర్థిక సాయంతో అన్న సమారాధనా కార్యక్రమం



పాడేరు, అక్షర ప్రకాశం (అక్టోబర్ 8) : శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో కీర్తిశేషులు కిల్లు జానకి రామయ్య జ్ఞాపకార్థం కుమార్తె సుధారాణి ఆర్థిక సహాయంతో ఈ యొక్క అన్నదాన కార్యక్రమం జరిగింది. మైదాన ప్రాంతం నుండి భవానీ భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈరోజు ఫణి కుమార్ శర్మ (పంతులు) జన్మదినం కావున వారి చేతులు మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు మరియు ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ కొణతాల సతీష్ లకే రత్నాబాయ్ గూడెపు సూర్య ప్రకాష్ కిల్లు చంద్రమోహన్ గబ లంగి శంకర్రావు హరి ఏబీఎన్ రమణ పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు... ప్రభుత్వ స్థలం కొట్టేయాలని ప్రయత్నం ఆపించండి

## - కాపాడమని తాహశీల్దారులను కోరిన స్థానికులు



స్టేట్ బ్యూరో, అక్షర ప్రకాశం (అక్టోబర్ 8) : కలెక్టర్ గారు.... 199 సర్వే నెంబర్ లోపల 0.21 సెంట్లు ప్రభుత్వ స్థలం ఉంది. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం మేజర్ పంచాయతీ కొలమాసిన పల్లి గ్రామంలో రహదారి పక్కన ఉంది. మార్కెట్ ప్రకారము దీని విలువ సుమారు 50 లక్షలు మతింపు చేస్తుందని స్థానికులు చెబుతున్నారు. ఈ స్థలాన్ని స్థానికంగా ఉన్న బయోటెక్ పారిశ్రామికవేత్త ఇప్పటికే కబ్జా చేసుకుంది. స్థానికులు వ్యతిరేకించడంతో గత ఐదేళ్లుగా. నిలిచిపోయింది. ఈ విషయమై అనేక పర్యాయములు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి. కొట్టేద్దామని ప్రయత్నం చేస్తుంది. ఈ స్థలంపై. అనేకమార్లు ఇప్పటికి ముగ్గురు కలెక్టర్లకు. అదన భూమి అందిస్తామంటూ. రికార్డులు తయారుచేసి. బీడు భూమిని చూపించి విలువైన భూమిని కొట్టేద్దామని ప్రయత్నం చేస్తుంది. సంబంధిత రెవెన్యూ అధికారి ఒకరు తెలియజేశారు. అయితే స్థానికంగా కొంతమంది అధికార పార్టీ నాయకులు. జర్నలిస్టులు అడ్డుకున్నారు. ప్రజా అవసరాల నిమిత్తం ఈ భూమిని. ఉపయోగించుకోవాలని లేదంటే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని తహసిల్దార్స్ కుప్పుస్వామి. రంగనాయకులు. అలాగే ఇటీవల బదిలీ అయిన ఆర్డిఓ కి కూడా జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. ఈ స్థలాన్ని కొట్టేద్దామని ఆసామి. ప్రయత్నాన్ని జిల్లా కలెక్టర్ ప్రస్తుతం సుమిత్ కుమార్ డిస్టిక్ కూడా వెళ్లినట్లు తెలుస్తోంది జిల్లా కలెక్టర్ గారు స్పందించి ఈ స్థలాన్ని. అందజేయకుండా ప్రభుత్వపరంగా ఉపయోగించుకోవాలని స్థానికులు కోరుతున్నారు. స్థానికులు సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ మునిరత్నం. హేమంత్ కుమార్. గజేంద్ర భూపతి. గుణశేఖర్. జర్నలిస్టులు ఉన్నారు.

# సైబర్ నేరాలపై ఉక్కుపాదం



రామభద్రపురం, అక్షర ప్రకాశం (అక్టోబర్ 8) : సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతా మని, గంజాయి, కొకైన్ వంటి మాదక ద్రవ్య రవాణా, వ్యాపారాలు సాగకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తామని, పల్లెల్లో ప్రజలు ప్రశాం తంగా జీవించేలా కృషి చేస్తామని బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావు తెలిపారు.అలాగే దొంగతనాలు,మద్యం అక్రమ అమ్మకాలు వంటి చీకటి వ్యాపారాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని తెలిపారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మండలంలో నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి ముఖాముఖిలో వివరించారు.

మాదక ద్రవ్య రవాణా అరికడతాం

ఒడిషా నుంచి రామభద్రపురం మండల కేంద్రం మీదుగా గంజాయి, మాదక ద్రవ్యాలు రవాణా ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించి ప్రత్యేక నిఘా ఉంచామని, కొట్టక్కి జాతీయ రహదారి 26 వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నామన్నారు.ఇటీవల చాలా మంది యువత గంజాయికి బానిసలు అవుతున్నారని అటువంటివారికి కౌన్సెలింగ్ ఇస్తూ సత్ప్రవర్తన వైపు మళ్లిస్తున్నామన్నారు.ఇంకా తెగబడి మాదక ద్రవ్యాలు వైపు ఆకర్షితులు అయి పట్టుబడితే కేసులు నమోదు చేస్తున్నామన్నారు.జిల్లా ఎస్పీ సూచనల మేరకు 'సంకల్పం' అనే కార్యక్రమం పేరిట మాదక ద్రవ్య నియంత్రణకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. తన పరిధిలో ఉన్న మండలాల్లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి నియంత్రణకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా రామభద్రపురంలో అంతర్జాతీయ కూరగాయల మార్కెట్,ఆర్టీసీ కాంప్లెక్స్, వివిధ వాణిజ్య సముదాయాలు ఉండటం రహదారి ఆక్రమణలు ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణ ఇబ్బందిగా ఉందన్నారు. అలాగే పారాది వంతెన మరమ్మత్తులకు గురికావడంతో భారీ వాహనాలు బాడంగి, తెర్లాం మండలాల మీదుగా మళ్లించడం వలన ఆయా మండ లాలతో పాటు బొబ్బిలి పట్టణంలో కూడా తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు కృషి ఇటీవల అన్ని ప్రాంతంలో సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. చాలామంది ఆన్లైన్లో వస్తున్న యాప్ల బారిన పడి లక్షలు పోగొట్టుకుంటున్న సందర్భాలు ఉన్నాయనీ వీటి బారిన పడకుండా ఉండేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. చరవాణులకు వచ్చే సందేశాల పై అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యా శకు పోతే కష్టాలు తప్పవన్నారు. మహి ళలను వేధిస్తే కఠిన శిక్షలు మహిళలు, చిన్న పిల్లల సంరక్షణకు పెద్ద పీట వేస్తున్నామని వీరిపై అఘా యిత్యాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ఈవ్ టీజింగ్, ఉమెన్ ట్రాఫికింగ్ పై కూడా నిఘా ఉందన్నారు. దొంగతనాలుపై గస్తీ ముమ్మరం బొబ్బిలి రూరల్ పరిది లో అన్ని మండలాలు, గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా గస్తీ ముమ్మరం చేస్తున్నామన్నారు. రాత్రి బీట్లు వేస్తున్నామని అపరిచిత వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచామని తెలిపారు. లిరహదారి భద్రతకు సహకరించాలి. ప్రజలంతా రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరారు. భద్రతా చట్టాలకు వ్యతిరేకంగా ప్రవర్తించాధని,హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని వాహనాలకు సంబంధించిన అన్ని ధృవ పత్రాలు ఉంచుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని, మైనర్లకు వాహనం ఇవ్వరాదని సూచించారు.

# మదనపల్లి సబ్ కలెక్టర్ గదిలో రికార్డుల దగ్ధం

- ముగ్గురు రెవెన్యూ అధికారులు సస్పెండ్
- ఈ విషయంలో కూడా పరుగులు పెట్టించిన
- సోషల్ మరియు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా
- ఈ విషయంలో ఓకే అన్న ఉన్నతాధికారులు,
- మరో విషయం నిందలు మోపుతారు




స్టేట్ బ్యూరో, అక్షర ప్రకాశం (అక్టోబర్ 8) : అన్నమయ్య జిల్లా సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవిన్యూ అధికారులే క్రిమినల్స్గా మారిన వైనం, ముగ్గులు అధికారులు ప్రభుత్వ పరంగా, చర్యలు తీసుకొని, అధికారులను సస్పెండ్ చేయడం జరిగింది, ఈ విషయంలో సోషల్ మరియు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రభుత్వం ప్రజల దృష్టికి అతి వేగంగా ప్రచార సాధనాలను పరుగులు పెట్టింది, తద్వారా రాష్ట్ర ప్రభుత్వం మే ఈ ఘటనపై ఉన్నతాధికా రులను దింపి వేగ దర్యాప్తు చేయించి, నిందితులపై చర్యలు తీసుకుని ఇంటికి పంపింది. ఈ ఘటన కూడా సోషల్ మరియు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా వల్ల ప్రజలకు తిరిగింది. ప్రభుత్వానికి తెలుసు వచ్చింది నిందితులపై చర్యలు తీసుకుంది. ప్రచార సాధనాలపై నిందలు మోపడం జరిగిన విషయాన్ని, దాయడానికి కాదని నేషనల్ హ్యూమన్ రైట్స్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో జిల్లామీడియా ఆఫీసర్ అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి మాట్లాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పలాస తహసీల్దార్ బాధ్యత తీసుకున్న కళ్యాణ్ చక్రవర్తి

## - స్వాగతం సర్.... మద్దిల రామారావు ఎక్స్ ఎంపిటిసి



కాశీబుగ్గ, అక్షర ప్రకాశం (అక్టోబర్ 8) : పలాస తహసిల్దార్‌గా కళ్యాణ చక్రవర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ సత్యంకు విజయనగరం జిల్లా సంతకవిటికు బదిలీ చేయగా ఆయన స్థానంలో సంతకవిటిలో పనిచేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి పలాస తాసిల్దార్‌గా బదిలీపై రావడంతో ఆయన కళ్యాణ్ చక్రవర్తి నేడు బాధ్యతలు స్వీకరించారు. ఆయన పలాస లోగతంలో, ఎందుకంటే గతంలో తిత్లీ తుఫాన్‌లో తను చాయశక్తుల క్రృషిని అందించారు.ప్రజలకు సర్వీస్ అందించే దాంట్లో కీలక పాత్ర పోషించేవారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలందించాలని ఎక్స్ఎంపంటిసి మద్దిల రామారావు కోరారు..

# అల్లూరి మన్యంలో మత్యకారులకు ఉచ్చు టోపి






చింతూరు, అక్షర ప్రకాశం (అక్టోబర్ 8) : అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఇటీవల వచ్చిన వరదలకు ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. చాలామంది మంది నిత్యావసర సరుకుల లేక రవాణా మార్గాలు లేక తీవ్ర ఇబ్బందులు గురి అయిన విషయం తెలిసిందే, అయితే దీనికి కొంత ఉపశమనంగా జిల్లా అధికార యంత్రాం గం అల్లూరి జిల్లాలోని చింతూరు డివిజన్ మండలాలు అయిన చింతూరు వర రామ చంద్రాపురం, యటపక, కునవరం మండలాల్లో మండలలా తహసీల్దార్ ద్వారా మత్యకారుల బోట్‌లను అద్దెకు తీసుకున్నారు. ఈ సంవత్సరం దురదృష్టవశాస్తు వరద రెండు సార్లు వరద వచ్చి వెళ్ళిం ది. మొదట 14 రోజుల ఉన్న వరదల్లో మండలాల వారీగా బొట్లను అధికారులు నియమించా రు. అయితే బోటుకి రోజుకు 2 వేల రూపాయలు మరియు ఇంధ నం వారిదే అని తెలిపారు. ఇక్కడికి దాకా అంతా బాగానే ఉన్నా దేవుడు కారుణించిన పూజారి కారుణిం చలేదు అన్నట్లుగా జిల్లా కలెక్టర్ బోటు వాళ్లకు అందరికి డబ్బులు రోజుకు రెండు వేల చొప్పున వెయ్యమనడం జదిగింది కానీ అన్ని మండలాల్లోని తహసీల్దార్లు రెండు వేల రూపాయల చొప్పున్న ఇచ్చిన ఒక్క వర రామచంద్ర పురం మండలం లోని రెవిన్యూ అధికారులు మాత్రం ఒక బోటుకి రోజు కు 1250 రూపాయలు మాత్రమే ఇవ్వడం జరిగింది.వి ఆర్ పురం మండలంలోని 10 బొట్లను లీజుకు తీసుకోవడం జరిగింది. అయితే 10 బొట్లకు 13 రోజులకు గాను 2 వేల రూపాయలు చొప్పున 26 వేలు ఇవ్వాల్సి ఉంటే వారికి మొత్తం 13 రోజులకు 16,300 వందలు మాత్రమే (రోజుకు 1250చొప్పున) అని వరరామ చంద్రాపురం మత్యకారులుకు ఇచ్చారు అని వారు తెలిపారు. మిగిలిన సొమ్ముకోసం చింతూరు ఐటిడిఏఏఓ రాజ్ కుమార్‌కి ఫిర్యాదు అన్ని మండలాల్లో మత్యకారులకు బోటులకు రోజుకి రెండు వేల చొప్పున ఇవ్వడం జరిగింది.కానీ విఆర్‌పురం మండలంకు 1250 చొప్పున విఆర్‌పురం డిటి ఇవ్వడం జరిగింది అని తమ సొమ్ముని ఎలాగైనా ఇప్పించగలరని ఏఓని కోరారు... మేము అన్ని మండలకు బోటు కి రోజుకి 2 వేలు కట్టి తహసీల్దార్లకి అప్పగించము అని దీనిపై పూర్తి విచారణ చేస్తాము అని ఏ ఓ తెలపడం జరిగింది. రెండోసారి వరదలుకు నాలుగు మండలలో పెట్టిన బొట్లకు ఇంత వరకు చెల్లించని బిల్లులు రెండోసారి వరదలకు కూడా నాలుగు మండలాల్లో బొట్లు పెట్టాము అని సుమారు 13 రోజులపాటు పని చేసాము అని మత్యకరులు తెలిపారు. ఇంతవరకు మాకు సొమ్ములు ఇవ్వలేదు అని త్వరగా సొమ్ములు ఇవ్వాలి అని మత్యకరులు కోరారు. వి ఆర్ పురం మత్యకారులకు వెంటనే రోజు కి 2 వేల రూపాయల చొప్పున డబ్బులు ఇవ్వాలి....చింతూరు శబరి మత్యకర సంఘం అధ్యక్షులు యర్రం శ్రీను విపత్కర పరిస్థితుల్లో మేము ప్రజలకు అందుబాటులో ఉండి ఎంతో కష్టపడి పనిచేసాము.

# భారీ అన్న సమారాధన



కూర్మన్నపాలెం, అక్షర ప్రకాశం (అక్టోబర్ 8) : కణితి కాలనీ, రజకుల వీధిలో శ్రీ రధాలమ్మా ఆర్.జే.యస్.యస్ యూత్ ఆధ్వర్యంలో 6వ రోజున లక్ష్మీ దేవి అలంకరణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. పూజలు అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని, వార్డు ఇంచార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, వై.యస్ .ఆర్.సీ.పీ కోమటి శ్రీనివాస రావు ప్రారంభించారు. శ్రీ దుర్గా దేవి కరుణా కటాక్షలతో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకొన్నారు. ఈ కార్యక్రమంలో వంద్రాసి వెంకటరావు, వంద్రాసి రమేష్, కోనేటి పారిపొల్లి, మడక నర్సింగరావు, వంద్రాసి సన్యాసి రావు, గంధవరపు మురళీ, దామర సింగు నాని, దామరసింగు మురళీ, నున్న నూకరాజు, మడక ఈశ్వ రావు, సుధమాల శివ, కశింకోట అప్పలరాజు, నున్న అప్పారావు, పిడిమి రమణ, పిడిమి ఈశ్వరావు, కోరువాడ రమేష్, తోకాడ గోవింద్, శ్రీ రధాలమ్మా ఆర్.జే.యస్.యస్ యూత్ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భవానీలు, భక్తులు పాల్గొన్నారు.

# నల్లమందు స్వాదీనం

రామభద్రపురం, అక్షర ప్రకాశం (అక్టోబర్ 8) : మండల పరిధిలో ఆరికతోట జాతీయ రహదారి పక్కన పెట్రోల్ బంక్ సమీపంలో రాజస్థాన్ ధాభా వద్ద సుమారు 78గ్రాముల నల్ల మందు స్వాదీనం చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రసాదు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గత కొన్నాళ్ళనుంచి ఇక్కడ ధాభా నడుపుతున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రాజేష్ చౌదరి ఆ రాష్ట్రం నుంచి ఈ నల్లమందు రవాణా చేస్తూ లారీ డ్రైవర్లకు విక్రయిస్తున్న ట్లు తెలిపారు. ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం రాత్రి నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో ఇది దొరికినట్లు తెలిపారు. మాదక ద్రవ్య రవాణా, వినియోగం చట్ట రీత్యా నేరం అని రాజేష్ పై ఈ సెక్షన్ల మేరకు కేసు నమోదు చేసి సాలూరు మేజిస్ట్రేట్ కోర్టుకు తరలించినట్లు తెలిపారు.



# రాజమండ్రిలో హాస్పిటల్ గ్రాండ్ ఓపెనింగ్‌కి ముఖ్య అతిథిగా హాజర్కైన ఉభయ రాష్ట్రాల యం.బి.సి.గౌరవ అధ్యక్షులు మరియు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ డా.ఆకుమళ్ళ.నాని

రాజమండ్రి, అక్షర ప్రకాశం (అక్టోబర్ 8) : లక్కీ పిజియో థేరపి హాస్పిటల్ గ్రాండ్ ఓపెనింగ్ చేసిన గ్రామీణ ఆరోగ్య వైద్యుల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ డా.ఆకుమళ్ళ. నాని. డా.ఆకుమళ్ళ.నానిని ఘనంగా సత్కరించిన ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు శ్రీ. కొన.శ్రీనివాసరావు మరియు లక్కీపిజియో థేరపి హాస్పిటల్ యాజమాన్యం ఘంటసాల అశ్విని కుమార్ గుప్తా తదనంతరం డా.ఆకుమళ్ళ.నాని చేతులు మీదగా లక్కీపిజియో థేరపి హాస్పిటల్ యాజమాన్యం ఘంటసాల అశ్విని కుమార్ గుప్తా, వారి సతీమణి, ప్రముఖులు శ్రీ.కొన.శ్రీనివాసరావు, మండవల్లి.శివ, ప్రసాద్,శ్రీ చింతల అరుణ, విజయలక్ష్మి మరియు డాక్టర్లని ఘనంగా సత్కరించడం జరిగింది. తదనంతరం డా.ఆకుమళ్ళ.నాని ని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు శ్రీ. కొన.శ్రీనివాసరావు మరియు విశ్వేశ్వర స్వామిదేవస్థానం చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు శ్రీ.మండవల్లి.శివ, గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షులు శ్రీ చింతల అరుణ, స్వర్ణ ముఖి మ్యారేజ్ మీడియాటర్స్ రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్ విజయలక్ష్మి, న్యూ నవ్యాంధ్ర టూ వీలర్ మెకానిక్ ప్రెసిడెంట్ ప్రసాద్, బసిం యూషప్ తదితరులు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రి మహెూత్సవంలో పాల్గొన్న పేడాడ రమణికుమారి



అక్షర ప్రకాశం (అక్టోబర్ 8) : శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రి మహెూత్సవంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం మాధవధార సీతన్నగార్డెన్‌లో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు పండుగ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ దుర్గాదేవి నవరాత్రి పూజ మహెూత్సవములో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన రమణికుమారి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సనపల కీర్తి, ఖారవేల ఎడ్యుకేషనల్, కల్చరల్ & సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ (విశాఖపట్నం జిల్లా కళింగ సంఘం) అధ్యక్షుడు పేడాడ నర్సింగరావు, లలితా రామ రాజ్యం, దవల కుమారి, రాము సీపాన, మూలా అప్పారావు, ప్రమీల టీచర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధమ కర్తవ్యం

## - ప్రజాదర్బార్లో ఎమ్మెల్యే బేబీనాయన

రామభద్రపురం, అక్షర ప్రకాశం (అక్టోబర్ 8) : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధమ కర్తవ్యం అని ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు. స్తానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ప్రజాదర్బార్ నిర్వహిం చారు. దీనికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రజల నుంచి వచ్చిన పలు వినతులు స్వీకరించారు. తన నియోజకవర్గంలో ఇది రెండవ ప్రజాదర్బార్ వేదిక అని ఇందులో వివిధ శాఖలకు సంబంధించిన సుమారు 130 వినతుల ను ప్రజల ద్వారా స్వీకరించామని తెలిపారు. సమస్యలు అన్నింటినీ పరిష్కరించే దిశగా ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. వీటన్నిటిని ఒక వెబ్ సైట్లో పొందుపరిచి, వీలైతే పరిష్కారం అయినవాటి వివరాలు కూడా తెలిపేలా సిబ్బందికి సూచనలు చేస్తామన్నారు. పార్టీల కతీతంగా ప్రజలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తున్నారని, వాటిని ఖచ్చితంగా పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.అలాగే సంబంధిత శాఖల అధికారులు కూడా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహకా కార్యదర్శి చింతల రామకృష్ణ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మడక తిరుపతిరావు, పార్టీ మండల అధ్యక్షులు కరణం విజయ భాస్కరరావు, విజయనగరం పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతి స్థానిక పార్టీ శ్రేణులు, తహసిల్దార్ సులోచనారాణి ఎంపీడీవో రత్నం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఇంటిపైన విద్యుత్తు తీగ ఘాతం - ప్రాణా అపాయపరిస్థితిలో పసిబాలుడు

## - విద్యుత్ అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పు పట్టిన జిల్లా కెవిపియస్ నాయకులు



స్టేట్ బ్యూరో, అక్షర ప్రకాశం (అక్టోబర్ 8) : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం విద్యుత్ షాక్‌కు ప్రాణాపాయ స్థితిలో కొట్టు మిట్టడుతున్న పసికందు ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లో కెళితే చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం విద్యుత్ ఉద్యోగుల నిర్లక్ష్యానికి మేలుమాయి హరిజనవాడ గ్రామానికి చెందిన వెంకటేశ్, ఆశ దంపతుల ఏకైక ముద్దుల కుమారుడు (11) ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు వైనం నివాసాలపై 11కెవి విద్యుత్ వైర్లు తొలగించాలని గత పది సంవత్సరాలుగా కరెంటు అధికారులను వేడుకొన్న కనికరించని అధికారులు రూ 50,000 డబ్బులు ఇస్తే మారుస్తామని లేకపోతే మీ సావు మీరు చావండని చెప్పిన మాటలు నేడు నిజమయ్యాయి. 50,000 కట్టలేని దళితులు మంగళవారం 11 సంవత్సరాల పసికందును కరెంట్ తగిలింది. ప్రాణాపాయం నుండి బయటపడి, చికిత్సలు పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. బాలుడు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు దీనికి బాధ్యులు ఎవరని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నారు. ఈశ్వర్ అధికారులపై ఆగ్రహంవ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికారులు నివాస ప్రాంతాల మీద ఉన్న కరెంటు వైర్లను వెంటనే మార్చి దళితుల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ గురైన 11 సంవత్సరాలు సాయి కార్తీక్ మెరుగైన వైద్యం ఇప్పించి సాయి కార్తీక్ ప్రాణాపాయం నుండి కాపాడాలని దానికి అవసరమైన పూర్తి ఖర్చులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉద్యోగుల జీతాల నుండి ఖర్చు పెట్టాలని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని నిర్లక్ష్యం వ్యవహరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

Published by : Byrapuneni Srinivasarao, Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. , Printed by : Nannuri Subba Rao, Trunk Road, Ongole Town & Mandal, Prakasam Dist, A.P. - 523001, Printed at : Vijaya Printers (offset Printing), Trunk Road, Ongole Town & Mandal, Prakasam Dist, A.P. - 523001, Published from : Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. Editor : Byrapuneni Srinivasarao, Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. Cell : 9848997263, E.mail : aksharaprakasam@gmail.com,